


# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




మంగళవారం 13 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# ప్రతి రోజు గాయత్రి దేవి మంత్రాన్ని పాటించాలి







భానుపురి/సూర్యాపేట

ప్రతిరోజు గాయత్రి మంత్రాన్ని పటించాలని శ్రీ సంతోషిమాత దేవాలయం పండితులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు. సోమవారం దేవి శరన్నవ రాత్రి ఉత్సవంలో భాగంగా రెండో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషిమాత అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారము వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రి దేవి అలం కరణ చేయించిన భక్తులచే కుంకుమార్చనలు నిర్వహించారు. చండీ హోమం, రుద్ర హోమం తో పాటు బ్రాహ్మణ ముత్తైదువులకు సుహాసిని పూజ నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మ0డ్లపల్లి ముర ళీధర్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాష్, ఉత్సవ నిర్వహక సభ్యులు గోపారపు రాజు, తెడ్ల పల్లవి,మహంకాళి ఉపేందర్, అలంకరణ దాతలు దుస్సా లక్ష్మీనారాయణ,బ్రాహ్మండ్ల పల్లి



నాగమణి, బోనగిరి నాగలక్ష్మీ, తల్లాడ రమాదేవి, రత్నమాల ఓరుగంటి కనకరత్నం, మేకప్ పద్మ, మంత్రాల పద్మ,పొద్దుటూరి విజయలక్ష్మి, అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# పేటలో లక్ష్మీ భావన డయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ప్రారంభం





భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ని పూల సెంటర్ సమీపంలోని యువరాజ్ జెంట్స్ షో రూమ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ భావన డయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.షుగర్ ఉన్నవారు తినడా నికి అనుకూలమైన షుగర్ ఫ్రీ రైస్ ను అందు బాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నా రు. అనంతరం ప్రొప్రైటర్ రాచర్ల చిరంజీవి మాట్లా డుతూ షుగర్ ఫ్రీ రైస్ మధుమేహం ఉన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిం చేందుకు సహాయ పడుతుందని అన్నారు.గుండె ఆరోగ్యానికి, శరీరానికి కావాల్సిన శక్తిని స్థిరంగా అందిస్తుందని తెలిపారు. ఈ బియ్యాన్ని వినియోగించడం వల్ల బరువు నియం త్రణతో పాటు పోషకాలు లభిస్తాయని అన్నారు. సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు తమ సేవలను వినియోగించుకుని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, రాచర్ల కమలాకర్, వనమా దనేష్ నాయకులు పోలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ,రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శమీపూజ వేడుకలకు సర్వోత్తమ రెడ్డి కి ఆహ్వానం



భానుపురి /సూర్యాపేట టౌన్

ఈ నెల 20 న విజయదశమి సందర్భంగా సూర్యాపేట పట్టణం లోని జమ్మి గడ్డలో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ వైట్ హౌస్ లో ఏఐసీసీ నాయకులు, ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాలనుండి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేశారు. అందజేసిన వారిలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి శివప్రసాద్ , చింతా వెంకన్న, తల్లాడ కృష్ణమూర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, కలకోట లక్ష్మయ్య గుడిపాటి రమేష్ లు ఉన్నారు.

## విజయదశమి శమీ పూజల్లో పాల్గొనండి



భానుపురి /సూర్యాపేట టౌన్

అక్టోబర్ 20 మంగళ వారం విజయదశమి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిసెట్టి నివేదిత కు ఆమె నివాసం లో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య మహా సభ పొలిటికల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ లు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగు లకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుపై ఐక్య సంఘాల నాయకులతో కలిసి బైఠాయిం చి నిరసన తెలిపి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో దివ్యాంగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని నేటికీ అమలు చేయకుండా దివ్యాంగుల సమాజాన్ని మోసం మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ రూ. 6,000లకు, తీవ్ర వైకల్యం ఉన్నవారికి . 15,000 నిరుపేద దివ్యాంగులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని, గ్రేటర్ కార్పొరేషన్లు మరియు స్థానిక సంస్థలలో మున్సిపాలిటీ కో-ఆప్షన్ అవకాశాలు ఇవ్వాలని, ప్రభుత్వ శాఖలలోని బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, జిల్లాల వారీగా ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత దివ్యాంగులకు రావాల్సిన సబ్సిడీ రుణాలను మూడు సంవత్సరాల కాలం అవుతున్న కూడా ఈరోజు వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ లో దివ్యాంగులకు అందించే మెట్రో ఫిట్ మోటార్ వెహికల్స్ లో భారీ అవకతవకలు జరిగా యని దివ్యాంగులకు నాణ్యతలేని వాహనాలను అంది ంచడం జరిగిందని ఆరోపించారు. ఈ సంద ర్భంగా రాబోయే రోజుల్లో కార్పొరేషన్లు జరిగిన టువంటి స్కామ్ ను బయట పెడతామని హెచ్చరి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులు ఎండి జహీర్ బాబా. జయకృష్ణ. కురి నాగయ్య. నల్గొండ నాగయ్య. ఏలే జానయ్య. వీరమల్ల యాదగిరి. ఎరుకల రవి గౌడ్. మల్సూర్.. అఖిల్. జమాల్పూర్ గురు. ధరావత్ రవి మహిళా నాయకులు సుశీల. వీరమ్మ. అక్కమ్మ సరిత. నాగమణి రుక్సానా. తదితరులు పాల్గొన్నారు

# 15వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ పిల్లల భవాని రమేష్ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసన మండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయ కులు పోతు భాస్కర్ తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, మాజీ డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది డీసీసీ అధ్యక్షులు గుడి పాటి నర్సయ్య.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట మున్సి పాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, అవస రమైన అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేపడుతు న్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదా రులు, మౌలిక వసతులు కల్పించి, పట్టణ అభివృద్ధికి కృషి చేయ డమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సి పల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా,పట్టణ, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మామిడి ఎల్లయ్య నూతన వాహనాన్ని ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి /చివ్వేంల



మండలంలోని ఉండ్రుగొండ వల్లభపురం గ్రామానికి చెందిన మామిడి ఎల్లయ్య నూతనంగా కొనుగోలు చేసిన వెర్టిగా 2026వాహనాన్ని ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వాహనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మామిడి ఎల్లయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వాహనాన్ని ప్రారంభించిన అనంతరం సర్వోత్తమ్ రెడ్డి ఎల్లయ్యతో మాట్లాడి అభినందనలు తెలిపారు.నూతన వాహనం ఆయనకు ఉపయోగకరంగా ఉండాలని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం








భానుపురి /హైదరాబాద్

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్రంలోని తిరుమల గ్రూపు ఆధ్వర్యంలో 'దేవీ శరన్నవరాత్రి' ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ పూజా కార్యక్రమాన్ని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులు కౌటికె విఠల్, కౌటికె కావ్య దంపతులు నిర్వహించారు. తిరుమల గ్రూపు సభ్యులు తమ కుటుంబాలతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్యుల ఏకైక ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఐవీఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు. తిరుమల గ్రూపు నాయకులతో పాటు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభకు చెందిన పలువురు సభ్యులు కూడా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం రమణ య్య; సీనియర్ సిటిజన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి సింగిరికొండ నరసింహ; సీనియర్ సిటిజన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర మాజీ కోశాధ్యక్షుడు, ప్రాజెక్టు చైర్మన్ శ్రీకాకుళపు చలపతిరావు; ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ న్యాయ సలహాదారు, అవోపా హైదరాబాద్ అధ్యక్షుడు, తిరుమల గ్రూపు సభ్యుడు అడ్వకేట్ మధుపల్లి రవిగుప్తా తన కుటుంబ సభ్యుల తో కలిసి పాల్గొన్నారు.అలాగే ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ నాయకుడు, తిరుమల గ్రూపు సభ్యుడు కొండూరు శ్రీనివాస్; ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జి.హెచ్.ఎం.సి.మాజీ అధ్యక్షుడు, తిరుమల గ్రూపు సభ్యుడు షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్సుఖ్నగర్ మాజీ చైర్మన్ వూర నరసింహ; ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి, తిరుమల గ్రూపు సభ్యుడు శ్రీ కర్నాటి వెంకటేశ్వర్లు (విశిష్ట);తిరుమల గ్రూపు సభ్యుడు కైలాస శ్రీనివాస్ ఐ వి ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వాసవి మాత మందిర ఉపాధ్యక్షులు తిరుమల గ్రూపు సభ్యుడు శంభు పండయ్య తదితరులు పాల్గొన్నారు. షిరిడీ తులసి భవన్‌కు చెందిన పలువురు ట్రస్టీలు కూడా పూజా కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాల ప్రారంభాన్ని విజయవంతం చేశారు. చివరగా శ్రేయ క్యాటరర్స్ అందించిన ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

# బ్యాడ్మింటన్ పోటీల్లో జాతీయస్థాయికి ఎంపికైన తోట విజయలక్ష్మికి సన్మానం



భానుపురి/సూర్యాపేట టౌన్

అల్ ఇండియా సివిల్ సర్వీస్ బ్యాడ్మింటన్ అక్టోబర్ 7,8 తేదీల్లో ఎల్బీనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి, జాతీయస్థాయికి ఎంపి కైన సూర్యాపేట కు చెందిన ఆర్య వైశ్య ముద్దు బిడ్డ,తోట విజయలక్ష్మి నీ సోమవారం సూర్యాపేట ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తప్పీ గాంధీ, పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, ఉప్పలంచు కృష్ణ, చల్ల సత్యనారాయణ, వంగవీటి రమేష్, బ్రాహ్మ ణపల్లి సంతోష్,గోరెంట్ల సంపత్, చిత్తలూరు శ్రీధర్, తెరట పల్లి సతీష్, పబ్బతి ప్రవీణ్, ఉమామ హేశ్వరరావు ,బెజగం ఫణి, ముకుందం, కొత్త మల్లికార్జున్, మంచాల శ్రీనివాస్, కాసం రమేష్, తోట అరుణ్ వారి కుటుంబ సభ్యులు మిత్రులు మహిళలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



భానుపురి/సూర్యాపేట టౌన్

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండి కృషి చేస్తానని ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఇటీవల జరిగిన ఆర్టీసీ ఎన్నికల్లో విజయం సాధించిన ఐక్య కూటమి నాయకులు టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ ఎన్నికల్లో భాగంగా టిఎంయూ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలో విశేషంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ మద్దతు, యూనియన్ నాయకుల కృషితో గెలుపు సాధ్యమైందని సుంకరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. నల్గొండ రీజియన్ పరిధిలో ఏడు డిపోలకు గాను నాలుగు డిపోలో గెలుపొందడం, మూడుచోట్ల స్వల్ప మెజార్టీతో ఓడిపోయినా కార్మికులు ప్రభుత్వ పక్షానే ఉన్నా రన్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఈ సందర్భంగా సర్వోత్త మ్‌రెడ్డి ఎన్నికల్లో ఐక్య కూటమి గెలుపునకు చేసిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. రీజియన్ వ్యాప్తంగా ఐక్య కూటమి గెలుపునకు కృషిచేసిన ఆర్టీసీ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, ఐక్య కూటమి నాయకులు మాచర్ల భాస్కర్, డి.రవినాయక్, బత్తుల సుధాకర్, అబ్దుల్ గని, ఎన్.వీరయ్య, రౌతు రాజశేఖర్‌రావు, ఉప్పు లక్ష్మయ్య,నేతి సావిత్రి, కోమటిరెడ్డి సరిత, లక్ష్మి, దేగల రవి, ఎం బుచ్చయ్య, ఏ అనిల్ కుమార్, పి విజయ భాస్కర్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







భానుపురి /సూర్యాపేట టౌన్

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ లు అన్నారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించ డంతో పాటు వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి ప్రాధా న్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.2 కోట్ల 60 లక్షల వ్యయంతో నూతన షెడ్డు నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ యార్డు లో సోమవారం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ మార్కెట్‌లో పనిచేస్తున్న 850మంది వ్యవ సాయ కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికుల సేవ లను గుర్తిస్తూ వారికి అవసరమైన సౌక ర్యాలు కల్పించడం, వారి సంక్షేమానికి తోడ్పడడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహ కారంతో వ్యవసాయ మార్కెట్లు ఇంకా ఎంతో అభి వృద్ధి చేస్తామని వారు తెలిపారు.వ్యవసాయ మార్కె ట్లకు రైతులు తమ పంటలను విక్రయిం చేందుకు వచ్చినప్పుడు వారికి అనుకూలమైన వసతు లు ఉండ టం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతనషెడ్డు నిర్మాణంతో మార్కెట్‌కు వచ్చే రైతులకు, వ్యవసాయ కార్యకలాపాల్లో పాల్గొనే కార్మికులకు ఉపయో గకరంగా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవ సాయ కార్మికుల సంక్షే మానికి కూడా ప్రాధాన్యత ఇవ్వా లని, మార్కెట్ అభివృ ద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా, మార్కెట్ కార్యదర్శి పసియోద్దిన్, వ్యవ సాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతి నిధులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం

భానుపురి/సూర్యాపేట టౌన్





సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, వారి అభి వృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి స్పష్టం చేశారు. మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న దాడు వాయిలు, హమాలీలు, స్వీపర్లు, ఆడ కూలీలకు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ చేశారు. కార్మికుల సేవలను గుర్తిస్తూ, వారిలో ఆత్మవి శ్వాసం, వృత్తిపరమైన గుర్తింపు పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్‌కు నిత్యం వచ్చే రైతులకు, వ్యాపారులకు మెరుగైన సేవలు అందిం చడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తుల క్రయవి క్రయాలు సజావుగా సాగడానికి, రైతులకు అవసరమైన సేవలు అందించడానికి కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా నిరంతరం శ్రమిస్తూ మార్కెట్ కార్యకలా పాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సేవలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు, వారి సంక్షేమానికి అవసరమైన సహకారం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని కొప్పుల వేణారెడ్డి గారు తెలిపారు. మార్కెట్ అభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా, అక్కడ పనిచేస్తున్న ప్రతి కార్మికుడి సంక్షేమం, గౌరవం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డులో విధులు నిర్వహించే దాడువాయిలు, హమాలీలు, స్వీపర్లు, ఆడ కూలీలు మార్కెట్ వ్యవస్థలో అంతర్భాగమని పేర్కొం టూ, వారి సేవలకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకు ంటామని తెలిపారు. యూనిఫాంల పంపిణీ ద్వారా విధుల్లో ఏకరూపత, క్రమశిక్షణతో పాటు కార్మికులకు ప్రత్యేక గుర్తిం పు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికులు ఆత్మగౌరవంతో విధులు నిర్వహించేలా ప్రోత్స హించడం, వారికి అవసరమైన సదుపాయాలు కల్పిం చడం తమ ప్రాధాన్యతల్లో ఒకటని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం, వ్యాపారుల సౌకర్యాలు, కార్మికుల అభివృద్ధి అనే మూడు అంశాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ సూర్యా పేట వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిది ద్దేందుకు కృషి చేస్తానని కొప్పుల వేణారెడ్డి గారు పేర్కొ న్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం రైతులు, కష్టజీవుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, మార్కెట్ యార్డులో పనిచేసే ప్రతి కార్మికుడికి అండగా నిలుస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల సంక్షేమమే మార్కెట్ అభివృద్ధికి పునాది అని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులోనూ రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు మార్కెట్ కమిటీ తరఫున నిరంతరం కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్య దర్శి యండి ఫసియోద్దిన్ ముక్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అడ్తి అసోసి యేషన్, అపరాల అసోసియేషన్, ట్రేడర్స్ అసోసియేషన్, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, హమాలి కార్మికులు, స్వీపర్లు, ఆడకూలీలు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.